# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ
- స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 30 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం... ఎమ్మెల్యే రాగమయి



- మసీదు కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామియా మసీదు కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినటువంటి మసీదు కమిటీ అధ్యక్షకార్యదర్శులు షేక్ నాయబ్ రసూల్,కమల్ పాషా,కమిటీ పెద్దలకు, ముందుకు వచ్చినటువంటి పట్టణ డాక్టర్లకు అభినందనలు తెలిపారు . ఎల్లుండి డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ లు అందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. స మాజంలో డాక్టర్లందరూ తమ యొ క్క వృత్తి పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారిని గౌరవించుకో వాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వారిని చులకనగా చూడవద్దని తెలియజేశారు. శిబిరానికి వచ్చిన పే షెంట్లు ఆమె స్వయంగా పరిశీ లించి మందులు వ్రాసి ఇచ్చారు. ప్రజలందరూ తమ మిగతా 2 లో...

# చదువుల తల్లికి ఆర్థిక చేయూత ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆర్థిక భాధలతో డాక్టర్ చదువు మానేసే పరిస్థితిలో ఉన్న శ్రీదివ్య.దంత వైద్య నిపుణురాలు చదువుకు పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని మాట ఇచ్చినఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.మంత్రి పొంగులేటి కార్యాలయం ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా 40,000 నగదు అందజేత.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మీ డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘాట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైధ్య విభాగంలో సీట్ వచ్చింది.దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని ఎలాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్నా ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్టపడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు మిగతా 2 లో...

# ప్రముఖులతో కలిసి క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రారంభోత్సవం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జల,థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా సౌరశక్తి మెరుగైనదని, నాణ్యతతో కూడినదని, చాలా చౌకగా లభిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యు లు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. సూర్య భగవంతుడు దీనిని ప్రపంచా నికి ఉచితంగా ప్రసాదిస్తున్నారన్నారు. ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి జోగు రామన్న, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కొంపల్లిలో ఆదివారం క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్



కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మిగతా 2 లో...

# మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయుడంలేదు

- ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదని, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పేరిట వస్తున్న ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలు, ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారవేత్తలకు 9346423925 నెంబర్ నుంచి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చేసినట్లుగా ఫేక్ ఫోన్ కాల్స్ చేసి ట్రేడ్ లైసెన్స్ డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని, ప్రజలు మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

మండలంలో చిన్నమండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్ల పాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిదు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్దిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు.ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు.ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం.. ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

యొక్క ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని, మారు తున్న ఆహారపు అలవాట్ల వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, స్వీయ ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతోపాటు డాక్టర్ల సహకారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో మరింత మంది డాక్టర్లు రావాల్సిన అవసరం ఉందని, గతంలో ఇలాంటి పరిస్థితి లేదని దీనికి ప్రధాన కారణం ప్రజల యొక్క జీవన విధానంలో మార్పులు రావడమేనని అన్నారు ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సేవ చేస్తున్నటువంటి జామే మసీదు కమిటీ వారిని మరియు పెద్ద మనసుతో ముందుకు వచ్చినటువంటి డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ లక్ష్మణ్ సాయి,డాక్టర్ మౌలాలీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,గాదె చెన్నా రావు, చల్లగుండ్ల నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మసీదు కమిటీ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రముఖులతో కలిసి క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి...)

ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,కిలోవాట్లతో మొదలైన ఈ కంపెనీ మెగావాట్లకు చేరుకుందని,విదేశాలకు ఎగుమతులు కూడా చేస్తూ గిగావాట్లకు ఎదగాలని ఆకాంక్షించారు. దినదినాభివృద్ధి చెందుతూ ఈ సొంతంగా భవనం నిర్మించుకుని కార్యకలాపాలు సాగించాలని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణకు ఎంపీ వద్దిరాజు తన ఆశీస్సులు అందజేశారు. తమ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు సీ.విఠల్, రౌతు కనకయ్య,మరికల్ పోత సుధీర్ కుమార్ లకు సత్యనారాయణ, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తదితరులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజు,జోగు రామన్న, వివేకానంద,విఠల్,కనకయ్య, సుధీర్ కుమార్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయలు కొట్టారు, జ్యోతి ప్రజ్వలన చేశారు.అతిథులు రవిచంద్ర,రామన్న,వివేకానందలను సత్యనారాయణ శాలువాలతో సత్కరించారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి

- విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి) :** పట్టణంలో గల మైనారిటీ గురుకుల పాఠశాలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం పరిశీలించారు. ముందుగా హాస్టల్ కి సంబంధించిన కిచెన్ లోని సరుకులను క్షుణ్ణంగా పరిశీలించారు. వంటకు ఉపయోగించే వస్తువులు వాటి తయారుచేసిన డేట్, వాటి ఎక్స్పైరీ డేట్ క్వాలిటీ పూర్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు తయారుచేసిన కూరలు , భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులను భోజనం ఎలా ఉంది మంచిగా పెడుతున్నారా,ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా, చదువు ఎలా ఉంది అని పూర్తిగా తెలుసుకొని వారితో సహ పంక్తి భోజనంలో కూర్చొని,వారికి గోరుముద్దలు పెడుతూ, ఆమె కూడా విద్యార్థుల్లో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వారి సహాయ సహకారాలతో రాష్ట్రంలోని హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం వలన నాణ్యమైన భోజనం పిల్లల అందిస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదలు లబ్ది పొందే విధంగా ఉంటుందని,ఆనందం వ్యక్తం చేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సొసైటీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య,కమల్ పాషా,గ్రాండ్ మౌలాలి, దూదిపాళ్ళ రాంబాబు, కుమారి, నాయకులు పాల్గొన్నారు.



## చదువుల తల్లికి ఆర్థిక చేయూత



(మొదటి పేజీ తరువాయి...)

వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ ప్రతీ సంవత్సరం అయ్యే 80,000 వేల రూపాయలను తాను కాలేజీ కి కడతాను అని మాట ఇచ్చారు.చదువు తరువాత ఉండే ఇంటర్నషిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఆదివారం శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా 40,000 వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు. అర్ధంతరంగా చదువు మానేసే వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అభినందించారు.ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్నా సురేష్ నాయక్ కు పలువురు అభినందనలు తెలుపుతూన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పి ర్ టీ యూ తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని.అనిల్ కుమార్,జావేద్,చేతన ఫౌండేషన్ ముత్తినేని. సురేష్,సంగయ్య, శేషిరెడ్డి,నాగయ్య,అబ్దుల్,కృష్ణ, వెంకటేష్,వెంకటరమణనవీన్ మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదు

(మొదటి పేజీ తరువాయి...)


వ్యాపారులు ఎవరు ఎటువంటి ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ ద్వారా బిల్లుల సేకరణ జరగదని అన్నారు.ఫేక్ కాల్స్ నమ్మి ఎవరు డబ్బులు చెల్లించి మోసపోవద్దని, ఇటువంటి ఫోన్ కాల్స్ పై ఇప్పటికే సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు నమోదు చేశామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంటే భాస్కర్ రావును సన్మానించిన కాంగ్రెస్ నేత తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, జూన్ 29 ( ప్రజా జ్యోతి ):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన గంటే భాస్కర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ సన్మానించారు. ఆదివారం ఖమ్మం లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని భాస్కర్ రావు దంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించి తల్లాడ మండలంలో ప్రజలందరితో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని, పదవి విరమణ అనంతరం ఆయన శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయ కులు ఉన్నారు.

## రామ్మోహన్ రెడ్డిని పరామర్శించిన తుమ్మల యుగంధర్



**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై, ఖమ్మంలోని ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేపించు కుంటు న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసు కొని, ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలియజేశారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,కొప్పుల నరేందర్ రెడ్డి ఉన్నారు.

# జ్ఞానసమాజ నిర్మాణంకు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ యాజమాన్యం కృషికి అభినందనలు..

- సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్





**తల్లాడ(ఏన్కూర్), జూన్ 29 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అజ్మీర నేత్రిక ని సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, కొత్తగూడెం డివైఎస్ఓ పరంధామిరెడ్డి, అమృత హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బాబురావు అభినందించారు. వాటర్ స్పోర్ట్స్ స్కూల్ బోయినపల్లి లో రెండవ విడత ఫలితాలలో లో సీటు సాధించిన మాలోత్ లోకేష్..తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు నిర్వహించిన బ్యాటరీ టెస్ట్ లో ఏన్కూర్ మండలం, తిమ్మ రావుపేట లో గల ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ లో శిక్షణ పొందిన విద్యార్థినిని అజ్మీర నేత్రిక జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు సుప్రీం స్వేరో, గురుకుల మాజీ సెక్రటరీ డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, ఐ పి ఎస్ శనివారం నాడు పాల్వంచలో జరిగిన స్వేరోస్ బూట్ క్యాంపు లో విద్యార్థినిని సన్మానించారు. జ్ఞాన సమాజ నిర్మాణం లో తమ వంతు కృషిచేస్తున్న ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను అభినందించారు. గత 10 సంవత్సరాలుగా ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు సాధించిన విజయాలను అడిగి తెలు సుకొని భవిష్యత్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వా లని, జ్ఞాన సమాజాన్ని నిర్మించుటలోతమ వంతు కృషి చేస్తున్నందుకు యాజ మాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్ లో జ్ఞాన సమాజాన్ని నిర్మిస్తూ, వేలాది మంది విద్యార్థులను విద్యా వంతులుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ తో విద్యను బోధించుటకు యాజమాన్యం కి ఎల్లప్పుడూ చేయూతను అందిస్తానని ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం డి వై ఎస్ ఓ పరంధా మిరెడ్డి, అమృత హాస్పిటల్ చైర్మన్ డా. బాబురావు, అరోరా నర్సింగ్ కాలేజీ చైర్మన్ తుళ్లూరి హరిబాబు, స్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య, ఐనపనూరి కుమార్, జగదీశ్ విద్యార్థినిని అభినందించారు. ఆదివారం ఓం ఆదిత్యగాయత్రి స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మాట్లాడుత గ్రామీణ ప్రాంతంలో గల విద్యార్థులను జ్ఞాన సమాజం వైపు నడిపిస్తూ, విద్యనే ఆయుధంగా చేసు కొని గ్రామీణ ప్రాంత విద్యార్థుల ను రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రవేశ, పోటీ పరీ క్షల లో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ ఆసా ధారణ ఫలితాలు సాధిస్తూ సుమారు 300 మందికి పైగావిద్యార్థులకు ఉచిత విద్యను అభ్యశించే అవకాశాలను కల్పించి అందరి మన్నలను పొందు తున్నది ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ అని అన్నారు. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు కేవలం ఈ విద్యా సంవత్సరం నవోదయ లో ఒక సీటు, ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఒక సీటు, స్పోర్ట్స్ స్కూల్స్ లలో 12 సీట్లు, గురుకులాల్లో 28 సీట్లు సాధించారు అని, తమ స్కూల్ నుండి ప్రతి సంవత్స రం సుమారు 50 మంది విద్యార్థులకు భవిష్యత్తు లో ఆర్థిక భారంతో చదువుల కు దూరం కాకుండా ఉచితంగా నా ణ్యమైన విద్యను చదివే విధంగా విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తుంది అని, తిమ్మరావుపేట లోగల సంక్షేమ హాస్టల్స్ సహకారంతో దూర ప్రాంతాల నుండి స్కూల్ కి వచ్చే బాలురకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు.

## తల్లాడ మండలంలో దేవరపల్లి పట్టాభిరామ్ సుడిగాలి పర్యటన



**తల్లాడ, జూన్ 29 (ప్రజా జ్యోతి ):** బీఆర్ఎస్ పార్టీ నేత, డిపి ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ ఆదివారం తల్లాడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డిని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారితో కలిసి అన్నారుగూడెం గ్రామంలో తోట వారి ఓనీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఎన్కూర్ మండలం గార్లోడ్డు గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు మనవడి అన్నప్రసన్న వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, మండల పార్టీ కార్యదర్శి దుగ్గి దేవర వెంకట్ లాల్, మండల యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా సంగసాని శ్రీను, కోటిరెడ్డి, వజ్రాల రామీ రెడ్డి, చిన్నబ్బాయి, దేవరపల్లి కృష్ణ చైతన్య కళ్యాణ్ కిషోర్, వేము కృష్ణ పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందించిన తుంబురు దయాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం నందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో అనేక జట్లు పాల్గొన్నాయి.కాగా ఆదివారం జరిగినటువంటి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ, తృతీయ జట్లకు ట్రోఫీ లను అందజేశారు.మొదటి విజేత జట్టు కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ 25000 ప్రైజ్ మణిని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.అలాగే ద్వితీయ జట్టు కు సైదులు 15000 రూపాయలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది.మల్లా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా దయన్న మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుతాయని,మట్టిలో మాణిక్యాలు కూడా గ్రామ స్థాయి నుంచి పై స్థాయి కి వెళతాయని ఆకాంక్షించారు. గత పది రోజులుగా పి ఎస్ ఆర్ యూత్ మరియు నిర్వాహకులని దయాకర్ రెడ్డి గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఏ ఏం సి డైరెక్టర్ పంతులు నాయక్,ఆత్మ కమిటీ డైరెక్టర్ లు నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,కొంపల్లి.మహేష్,మద్ది.కిషోర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గార్ల.శేఖర్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిరణ్, బత్తినీ.మహేష్,నవీన్,సతీష్ తదితర పి ఎస్ ఆర్ యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తేహాన్స్ శౌర్యను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**తల్లాడ, జూన్ 29 (ప్రజా జ్యోతి ):** తల్లాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, నాగమణి దంపతుల మనవడు శశిధర్, సింధు దంపతుల కుమారుడు తేహాన్స్ శౌర్య అన్నప్రశన్న వేడుక ఆదివారం లోని గార్ల ఒడ్డు గ్రామంలోని శ్రీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ సందర్భంగా జివిఆర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడెం వీర మోహన్ రెడ్డి , కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ చంటి పై పీడీ యాక్ట్ అమలు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ చంటి 35సం,, పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టప రమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు కి తరలించినట్లు తెలిపారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డికి రుణపడి ఉంటాం

**నేలకొండపల్లి, జూన్ 29 ప్రజా జ్యోతి :** మోటాపురం–జీళ్లచెరువు రహదారి ని మంజూరు చేయించిన రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రుణపడి ఉంటామని స్థానికులు పేర్కొన్నారు. మండలం లోని మోటాపురం వద్ద జరుగుతున్న పనులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రతినిధులు మాట్లాడారు...రూ.4.40 కోట్లతో నిధులు మంజూరు చేయించి...పనులు శర వేగంగా చేయించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. లింక్ రోడ్డు వలన రైతుల కష్టాలు తీరాయని అన్నారు. ఈ ప్రాంత రైతులు, ప్రజలు మంత్రికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాసరావు, చావా కృష్ణమూర్తి, రావెళ్ల కృష్ణా రావు, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ చంటి, బెల్లం కృష్ణమూర్తి, సాహిత్, నెహ్రూ, టీడీపీ నాయకులు భాగం మురళీ, చావా వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల సేవలు అమూల్యమైనవి : ఎమ్మెల్యే రాగమయి

- విజయవంతమైన వైద్య శిబిరం
- 1.5 లక్షల మందులు ఉచితంగా పంపిణీ

**సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి మండలం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసినది. ఆదివారం ఐఎంఏ అధ్యక్షులు కట్టా శివాజీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. సుమారు 150 మంది నిరుపేదలకు వైద్య సేవలు అందించి, సుమారు రూ..1.5 లక్షల రూపాయల మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె కూడా నిరుపేదలకు వైద్యం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయటం, వారు ఉచితంగా సేవలు అందించటం సమాజానికి ఆదర్శనీయమని అన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని మంచి నిర్ణయంతో ముందుకు వచ్చిన వైద్యులకు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తే,వ్యాధులు దూరమయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి రాబోయే డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో తలారి సీతారాం, ఐఎంఏ కోశాధికారి హర్షిత్,సురేష్ రామాలా,రమేష్‌చంద్ర ,స్నిగ్ధ వేణుగోపాలరావు,పెద్దిరాజు, చింతా కిరణ్, కిరణ్,గుళ్ళపల్లి రమ్య,శ్రీహరి,నవీన్, బి.వి.రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తోట సుజలా రాణి తదితరులు పాల్గొన్నారు.





# జులై 8న పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

- వంగూరు వెంకటేష్ , పి డి ఎస్ సి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక విద్య యొక్క పాత్ర సమాజ మార్పుకు చాలా ముఖ్యమైనది. ఇది వ్యక్తులను జ్ఞానాన్ని,నైపుణ్యాలనూ మరియు విలువలతో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అందించాల్సిన విద్యను పాలకుల నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్అన్నారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ అధ్యక్షతన సిపిఎంఎల్ మాస్ లైన్ రామ్ నర్సయ్య విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు వెంకటేష్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా ?కానీ ఆచరణ గడప దాటలేదనీ వారి నిర్లక్ష్యం మూలంగా, పాలన మారితే, విద్యా వ్యవస్థ మారడానికి ఒక మేరకు అవకాశం ఉంటుందని తెలంగాణ సమాజం,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు,జర్నలిస్ట్ పిల్లలకు 50 % ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200వందల కోట్లు విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్తోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నటువంటి యూనివర్సిటీ సమస్యను కనీసం అసెంబ్లీలో గాని క్యాబినెట్ సమావేశంలో కానీ మాట్లాడకపోవడం జిల్లా ప్రజానీకాన్ని నిర్లక్ష్యం వహించడమేనన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఇంకా జిల్లాలో జే ఎన్ టి యు సబ్ క్యాంపస్,మెడికల్ కాలేజీ నిర్మాణంలో నిర్వీర్యం అవుతున్న పరిస్థితి ఉన్న జిల్లా మంత్రులు స్పందించి కపోవడం పై అసెంబ్లీ సాక్షి గా గలామెత్తి ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నించలన్నారు.శాస్త్రీయ విద్యనే ధ్యేయంగా, అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి ఎస్ యూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో నూతన ఒరవడితో ముందుకు సాగడానికి జులై 8నా ఖమ్మం జిల్లా కేంద్రంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతున్న కావున విద్యావంతులు ,సామాజిక వాదులు , విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు వినయ్, పృథ్వి, సందీప్, ప్రసాద్,అశోక్ స్టాలిన్, నరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కిందపడి ద్విచక్ర వాహనదారునికి గాయాలు

**బోనకల్, జూన్ 29,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో చిరునోముల గ్రామానికి చెందిన రెగళ్ళ వీరయ్య (45) ద్విచక్ర వాహనం నుంచి బోనకల్ వస్తుండగా చిరునోముల పెద్ద కాలువ దగ్గర ప్రమాదవశాత్తు కింద పడి గాయాలయ్యాయి, 108 సిబ్బందికి సమాచారం అందించగా కోట భానుసహన్ మిడిదిడ్డి మిథున్ చక్రవర్తి ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వా సుపత్రికి తరలించారు.





## రేషన్ బియ్యం స్వాధీనం

**కల్లూరు జూన్ 29(ప్రజా జ్యోతి):** మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన కరుకుల నరసింహారావు కరుకుల సత్యం అనే వీరి ఇరువురి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 12 క్వింటాల రేషన్ బియ్యాన్ని సమాచారం మేరకు తెల్ల వారు జామున పోలీసులు స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై డీటీ కి అప్పగించి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.

# కీర దోసకాయ (ఖీరా) తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



ముఖ్యంగా, ఇది శరీరానికి హైడ్రేషన్ అందిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కీర దోసకాయలో అధికంగా నీరు ఉంటుంది, ఇది వేసవిలో శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియకు కూడా మంచిది, ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది, ఇది మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. కీర దోసకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి, ఇది గుండె జబ్బులు మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కీర దోసకాయలో విటమిన్ K కూడా ఉంటుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఇది బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది, ఎందుకంటే ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. కీర దోసకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అనేక విధాలుగా మేలు జరుగుతుంది.

### కీర దోసకాయ వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు:

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :** కీర దోసకాయలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**బరువు తగ్గడానికి సహాయపడుతుంది:** ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక.

**రక్తపోటును నియంత్రిస్తుంది:** కీర దోసకాయలో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** కీర దోసకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** కీర దోసకాయలో ఉండే నీరు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా మరియు కాంతివంతంగా ఉంచడంలో సహాయపడతాయి.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** కీర దోసకాయలో విటమిన్ సి ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** కీర దోసకాయలో విటమిన్ K ఉంటుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి అవసరం.

**మూత్ర సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది:** మూత్ర మార్గంలో రాళ్లు ఏర్పడినప్పుడు, కీర దోసకాయ గింజలను కొబ్బరి పువ్వులతో కలిపి నూరి, పాలతో కలిపి తీసుకుంటే మంచిది. కీర దోసకాయను పచ్చిగా తినవచ్చు, సలాడ్లలో ఉపయోగించవచ్చు లేదా జ్యూస్ గా తీసుకోవచ్చు. అయితే, అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు రావొచ్చు, కాబట్టి మితంగా తీసుకోవడం మంచిది.

### దోసకాయలు తింటే బరువు పెరుగుతారా?

దోసకాయ బరువు తగ్గడంలో సహాయపడుతుంది ప్రతి ఒక కప్పు (104-గ్రామ్) సర్వింగ్‌లో కేవలం 16 కేలరీలు మాత్రమే ఉంటాయి, అయితే మొత్తం 11-ఔన్స్ (300-గ్రామ్) దోసకాయలో కేవలం 45 కేలరీలు మాత్రమే ఉంటాయి (1). దీని అర్థం బరువు పెరగడానికి దారితీసే అదనపు కేలరీలను ప్యాక్ చేయకుండా మీరు పుష్కలంగా దోసకాయలను తినవచ్చు .

